రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

ప్రవేశ పరీక్ష పోస్టర్లను విడుదల చేసిన కలెక్టర్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శశాంక్

ఆదిభట్ల జనవరి5,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న సాంఘిక సంక్షే మ గురుకుల, గిరిజన ,బిసి,జనరల్ గురుకులాల 5వ తరగతి ఉమ్మడి ప్రవేశ పరీక్షను నిర్వహిం చనున్నారు. ఈ పరీక్షను జనవరి6వ తేది వరకు దరఖాస్తులు చేసు కోవచ్చు.ఫిబ్రవరి 11వ తేదిన ఉమ్మడి ప్రవేశ పరీక్షను నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో విటిజిసిఈటి- 2024 ప్రవేశ పరీక్షకు సంబంధించిన పోస్టర్‌ను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో అత్యధిక సంఖ్యలో బాలబాలికలు దరఖాస్తు చేసుకొని ఉత్తీర్ణులు కావాలని కోరారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం

యాచారం జనవరి5,ప్రభాతవార్త : బైక్ వెళ్తున్న వ్యక్తిని వెనుక నుండి దేవరకొండకు చెందిన ఆర్టిసీ బస్సు ఢీకొనడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన యాచారం పోలీసుస్టేషన్ పరిధి లో శుక్రవారం చేసుకుంది.సిఐ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం ..యాచారం మండలం నందివ నపర్తికి చెందిన నాగులపల్లి రామ్‌రెడ్డి ఉదయం తన పొలంలో పండిన జామకాయలను అమ్మేందుకు యాచారం నుండి మాల్ వెళ్తుండగా సాగర్ రహదారిపై గల రాఘవేంద్ర హోటల్,మైసమ్మ గుడి సమీ పంలో సంఘటన చోటుచేసుకుంది. యాక్టివాపై వెళ్లతుండగా దేవరకొండ డిపో బస్సు వెనుక నుండి ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.రామ్‌రెడ్డి స్వగ్రామం భాషమౌని గూడ వ్యవసాయం పొలం కొనుగోలు చేసి నందివనపర్తిలో అక్కడే ఇల్లు నిర్మించుకొని జామ తోట వరి పంటలు పం డిస్తు న్నాడు. పశువుల పెంపకం కూడా చేస్తూ వృతిరీత్యా ఎంతో శ్రద్ధతో పనిచేస్తూ అక్కడే ఉంటూ పనిచేసు కుంటున్న ఆయనకు ప్రమాదం సంబవించడంతో బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

అధికార పార్టీలో కోల్డ్ వార్

ఆదిభట్ల జనవరి5,ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌పై పాలకవర్గ సభ్యులు మరోసారి తిరుగు బావుట ఎగరవేశారు.అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన చైర్‌పర్సన్‌పై అటు అధికార,విపక్ష పార్టీల కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానంపై సంతకాలు చేశారు.ఈ మేరకు 15మంది కౌన్సిలర్లకు 13 మంది కౌన్సిలర్లు శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆదిభట్ల మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డులకు గాను 8 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఏడు వార్డులలో బీఆర్ఎ స్ పార్టీ కౌన్సిలర్లు గెలుపొందారు.అయితే ఎక్స్ అఫిషియో సభ్యుల ఓటు పోగవడంతో కాంగ్రెస్ అభ్యర్థి కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి చైర్‌పర్సన్ ఎంపికయ్యారు. కొద్దిరోజుల పార్టీ బీఆర్ఎస్‌లోనే కొనసాగిన చైర్మన్ ఆర్థిక గౌడ్ తర్వాత పార్టీకి రాజీనామా చేసి తిరిగి సొంతగూటికి కాంగ్రెస్ పార్టీలో చేరారు.అప్పటి నుండి బీఆర్ఎస్ పార్టీ సభ్యులు ఆమెపై తీర్మానంపై అటు బీఆర్ఎస్ ఇటు కాంగ్రెస్ సభ్యులు సంతకాలు చేసి గతంలో జిల్లా కలెక్టర్‌కు అందజేయడం జరిగింది. దీంతో మున్సిపాలిటీలో కార్పొరేషన్‌లో చైర్మన్లు మేయర్లపై నాలుగేళ్ల వరకు అవిశ్వాసం తీర్మానం పెట్టకూడదని కొత్త మున్సిపల్ చట్టం గత ప్రభుత్వం తీసుకొచ్చింది.ఈ కొత్త చట్ట ప్రకారం అప్పట్లో కౌన్సిలర్లు చైర్మన్ అవిశ్వాస తీర్మానం పెట్టే వీలు లేకుండా పోవడంతో ప్రస్తుతం ఏడాది గడవడంతో పాటు ప్రభుత్వ కూడా మారడంతో మరోసారి అవిశ్వాస తీర్మా నం తెరమీదకు వచ్చింది.అధికార పక్ష పార్టీల సభ్యులు చైర్‌ప ర్సన్‌కు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్‌ట్‌లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని ఫిర్యాదు చేశారు.అవిశ్వాసంపై సొంత పార్టీల సభ్యులు సంతకాలు చేయడంతో అధికార పార్టీలో విభేదాలు బయటపడ్డాయి.

కాంగ్రెస్‌వి 420 హామీలు అంటూ మాజీ మంత్రి కెటిఆర్ పేర్కొనటం శోచనీయం

టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 5, ప్రభాతవార్త

కాంగ్రెస్‌వి 420 హామీలు అంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్ పేర్కొనటం శోచనీయమని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చి నెల రోజులు మాత్రమే అయిందని ఓర్వలేకనే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లే యోచనలో ఉన్నారని, ప్రజలు గమనిస్తున్నారని టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ (జంగయ్యయాదవ్) అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారం కోల్పోయి బిఆర్ఎస్ సహనం కోల్పోతుందని, ప్రజలు గుణపాఠం చెప్పినా బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి రావటం లేదని ఆయన ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన మేడ్చల్ జిల్లా విలేకరుల సమావే శంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగ టిపిసిసి ఉపాధ్య క్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి,ఎమ్మెల్యే కెటిఆర్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీవి 420హామీలు అంటూ పేర్కొనటాన్ని దీన్ని తీవ్రంగ ఖం డిస్తున్నట్లు పేర్కొన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల పాటు తెలం గాణలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి దోపిడీ చేశారు తప్ప, టిఆర్ఎస్ ఎన్నికల్లో గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. కెసిఆర్ కుటుంబం అందరు కూడ దోపిడీకి పాల్పడ్డారని ఆయన విమర్శించారు. తండ్రి,కొడుకు,అల్లుడు, కూతురు అంటూ కుటుంబ పరిపాలన సాగించి రాష్ట్ర ఖజానాను దివాళతీయించారని ఆయన ఆరోపించారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కూడ భూముల కబ్జాలకు, అక్రమ సంపాదనకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. కుటుంబ పాలన జరిగిన వారి తీరుపై,మాజీ మంత్రి,ఎమ్మెల్యే మల్లారెడ్డిపై కూడ న్యాయ విచారణలు జరపాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాక ముందు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టక ముం దు, ఈ తొమ్మిదిన్నర సంవత్సరాల తరువాత బిఆర్ఎస్ కు టుంబ సభ్యుల ఆస్తుల వివరాలపై న్యాయవిచారణ జరపాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఉద్యమం పేరుతో తెలంగాణలో అధికారం చేపట్టి నిరంకుశ ప్రభుత్వ పాలన చేశారని, అధికారం చేపట్టిన నెల రోజులలోపే ఇప్పుడే కాంగ్రెస్‌వి 420 హామీలు అంటూ మాజీ మంత్రి కెటిఆర్ పేర్కొనటం సిగ్గుచేటని వజ్రేశ్‌యాదవ్ విమర్శించారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ డబ్బులు విచ్చల విడిగా ఖర్చు చేసి నగరంలో, మేడ్చల్ జిల్లాలో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారని ఆయన ఆరోపించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా బిఆర్ఎస్‌లో కెటిఆర్‌లో, వారి కుటుంబ సభ్యుల్లో మార్పులు రాలేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు 3ఎకరాలు భూమి పంపిణీ, పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వలేదని, నియో జకవర్గానికి ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మండలానికో ఒక జూనియర్ కాలేజీలు మంజూరు చేస్తామని చెప్పి చేయలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా ప్రజలకు చేరువ అవుతుందని, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగ ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయటం జరుగుతుందని టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు.

10న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

శామీర్‌పేట, జనవరి 5, ప్రభాతవార్త శామీర్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 10వ తేదీన సర్వసభ్య సమావేశం జరుగుతుందని శామీర్‌పేట ఎంపిడిఓ జి.వాణి పేర్కొన్నారు. శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందన్నారు. 10వ తేదీన ఉదయం 11.30గంటలకు సర్వసభ్య సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. దీనిలో మండల ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొనటం జరుగుతుంది. జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, వైస్‌ఎంపిపి సుజాత, ఎంపిటిసిలు, కోఆప్షన్‌సభ్యులు, సర్పంచులు ఈ సర్వసభ్య సమావేశంలో పాల్గొననున్నారు.

రాష్ట్ర సరిహద్దులో పెట్రోల్ అక్రమ దందా

కుంచవారం నుండి పెట్రోల్ తీసుకెళ్లేందుకు వచ్చిన ఇండియన్ ఆయిల్ ట్యాంకర్

- కర్ణాటక నుండి రాష్ట్రంలోకి ట్యాంకర్ల ద్వారా సరఫరా
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- కట్టడి చేయడంలో ఇరు రాష్ట్రాల అధికారులు విఫలం

బంట్వారం, జనవరి 5 (ప్రభాతవార్త) : గత ఏడాదికా లంగా రాష్ట్రంలోకి కర్ణాటక పెట్రోల్, డీజిల్ అక్రమ సర ఫరా జోరుగా కొనసాగుతుంది. ప్రతినిత్యం ట్యాంకర్ల ద్వారా పెట్రోలు డీజిల్ భారీగానే తరలిస్తూ అక్రమా ర్కులు ధనార్జనే ధ్యేయంగా అక్రమ సరఫరాకు ఒడిగ ట్టారు. పెట్రోల్, డీజిల్ ధర తెలంగాణ కన్నా కర్ణాట కలో పది రూపాయల తేడా ఉండడంతో అక్కడిన ండి పెట్రోల్ డీజిల్ రాష్ట్రంలోకి ట్యాంకర్ల ద్వారా తెచ్చి బడా కంపెనీలకు, విక్రయిస్తు లాభాలు గడిస్తున్నారు. అయితే ఫుడ్ అండ్ సివిల్ సప్లై లధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడక పోవడంతో అక్రమార్కుల ఆగడాలు ఎక్కువైనా యి. ఇందుకు అధికారులకు ప్రతి నెల కొంత మొత్తంలో ముడుపులు ముతున్నాయనె విమర్శలు భహటంగానే వినిపిస్తున్నాయి. రాష్ట్ర సరిహద్దులో సరైన తనిఖీలు లేకపోవడంతో వీరి అక్రమ దందా మూడు పువ్వులు ఆ రు కాయలుగా కొనసాగుతుంది. ప్రతి రోజుకు ఒక్కో పెట్రోల్ బంక్ నుండి రెండు మూడు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తు తెలంగాణలో విక్రయిస్తున్నారు. ప్రధా నంగా రాష్ట్ర సరిహద్దులలో ఉన్న కుంచవరం, కల్లూర్ తదితర గ్రామాల పరిధిలో పెట్రోల్ బంకులు ఉం డడంతో తక్కువ ధరకు పెట్రోల్‌ను తెలంగాణలోకి తెచ్చి విక్రయిస్తున్నారు. పెట్రోల్‌ను పలు పరిశ్రమలకు తరలి స్తున్నట్లు తెలుస్తుంది. ఈ అక్రమ రవాణా వల్ల తెలం గాణ రాష్ట్రంలో సరిహద్దుల్లో ఉన్న పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ డీజిల్ విక్రయాలు తగ్గిపోయి, బంకులు నష్టాల బారిన పడుతున్నట్టు నిర్వహకులు వాపోతున్నారు. కని ష్టంగా రాష్ట్ర సరిహద్దులో ఉన్న కర్ణాటక గ్రామాల వద్ద చెక్ పోస్టులు పెట్టి ఈ అక్రమ రవాణాన ు అరికడితే రాష్ట్ర ఆదాయం కొంతమేరకైన పెరుగుతుందని పలువు రు చర్చించుకుంటున్నారు. వికారాబాద్ జిల్లా సరిహద్దు లోని కర్ణాటక గ్రామాలైన కుంచావరం ప్రధాన రహదారి అక్రమార్కులకు రాజమార్గాలుగా మారాయి. బంట్వారం మండలానికి కర్ణాటకలోని గుల్బర్గా జిల్లా చించోళి తాలూకా సరిహద్దులు ఉండగా కుంచవరం ప్రాంతంలో మూడు పెట్రోల్ బంకులు ఉన్నాయి. వీటి ద్వారా ప్రతి రోజు సుమారు నాలుగైదు పెద్ద ట్యాంకర్లు మరికొన్ని చిన్న ట్యాంకర్లు పెట్రోల్ డీజిల్ న ు సరఫరా చేస్తున్నా రు. కర్ణాటక షాదిపూరం కుంచారంలో ఒక్కొక్క ఇండి యన్ పెట్రోల్ బంకులు ఉండగా మరొకటి నయారా పెట్రోల్ బంక్ ఉంది. దీంతో ఈ పెట్రోల్ బంకుల ద్వారా ప్రతిరోజు ట్యాంకర్లలలో పెట్రోల్ సరఫరా చేస్తు న్నారు. గత ఏడాదిగా ఇలా సరఫరా చేస్తున్నా ట్యాం కర్ల ను బంట్వారం పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. అయినా ఈ అక్రమ సరఫరా నిలిచిపోలేదు. తాజగా శుక్రవారం సైతం ట్యాంకర్‌ను సీజ్ చేయడం జరిగిందంటే పరిస్థితి ఎలా ఉందొ ఉహించవచ్చు. మం డల సరిహద్దులో ఉన్న తొరుమామిడి వద్ద గట్టి నిఘా పెంచితే ఈ అక్రమ దందా అరికట్టవచ్చని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తెలంగాణలోకి కర్ణాటక పెట్రోల్, డీజిల్ అక్రమ సరఫరా కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బంట్వారం వద్ద పోలీసులు సీజ్ చేసిన డీజిల్ ట్యాంకర్

లోక్ సభ ఎన్నికలకు సిద్ధం కావాలి

- చేవెళ్ల పార్లమెంట్‌లో బిఆర్ఎస్ జెండా ఎగరాలి
- మాజీ మంత్రుల సాక్షిగా పట్నం-ఫైలెట్‌లరగడ
- చేవెళ్ల పార్లమెంట్ సమీక్ష సమావేశంలో ఇరువర్గాలు రసాభాస
- పార్టీ నేతలకు మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పిలుపు

తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

చేవెళ్ల, జనవరి 5, ప్రభాతవార్త రానున్న లోక్ సభ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని పార్టీ నేతలకు మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చా రు. శుక్రవారం నగరంలోని తెలంగాణ భవన్‌లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ ప్రతినిధులు మాజీ మంత్రి హరిష్‌రావు, మహేందర్‌రెడ్డి,సింగిరెడ్డి నిరంజ న్‌రెడ్డి, కడియం శ్రీహరి, మాజీ స్పికర్ మధుసూ దనా చారి, ఎంపి రంజీత్‌రెడ్డి,పార్టీ కార్యదర్శి కేశవరావు, ఏమ్మేల్యేలు ఆరికెపూడి గాంధీ, ప్రకాష్‌గౌడ్, కాలే యాదయ్య, సినియర్ నాయడుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నేతలకు మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండాను ఎగురవేయాలని, ప్రతి ఒక్కరు పార్టీ అభ్యర్థి విజయం కోసం పనిచేయాలన్నారు. చేవె ళ్ల పార్లమెంట్ పరిధిలో బిఆర్ఎస్ పార్టి బలంగా ఉం దని, పార్టీ అధిష్టానం సూచన మెరకు మాత్రమే ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు.పార్టీ అభ్యర్థి విజయం కోసం శాయశక్తుల కృషి చేయాలన్నారు.ఇదిలా ఉండగా సమావేశం వేదిక మిదనే మాజీ మంత్రులు హరిష్ రావు, సబితారెడ్డిల సమక్ష్యంలోనే పట్నం మహేం దర్‌రెడ్డి,ఫైలేట్ రోహిత్‌రెడ్డిల వర్గీయుల మధ్య రగడ మొదలేంది. గత ఎన్నికల్లో రోహిత్‌రెడ్డి ఓటమికి కార ణం మహేందర్‌రెడ్డినే కారణమని ఫైలెట్ వర్గీయులు అందోన చేయడంతో ఇందుకు అభ్యర్థి పనితీరునే కారణమని పట్నం వర్గీయులు ఎదురుదాడికి దిగడంతో కొద్ది సేపు రగడ వాతావరణ నెలకోంది. ఇరువర్గీయులు ఒకరిపై ఒకరు దూషించుకోవడంతో తీవ్ర అలజడి జరిగింది.

ఇరువర్గాల మద్య ఘర్షణ వాతావరణం నెల కోంది. ఇలా ఒకరిపై మరోక వర్గం విమర్శించుకోవడం తో పరిస్థితి చేయిదాటిపోతుందని గ్రహించిన మంత్రులు సబితారెడ్డి, హరిష్‌రావులు కలుగజెసుకుని ఇలా ఇరువ ర్గాలు ఘర్షణకు దిగడం సరికాదని సర్దిచేప్పారు. పట్నం మహేందర్‌రెడ్డి,ఫైటేల్ రోహిత్‌రెడ్డిలతో ప్రత్యేకంగా సమావేశమై సర్దిచేప్పడంతో గోడవ సద్దుమణిగింది. ఇరువర్గాల మద్య పచ్చగడ్డ వెస్తే భగ్గుమంటుందన్నట్లు వర్గవిబేదాలున్నట్లు మరో సారి స్పష్టమైంది.

ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

రెండు తెలుగు రాష్ట్రాల ఎస్సీ, ఎస్టీ సహకార శాఖ ఉద్యోగుల 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

చేవెళ్ల, జనవరి 5 ప్రభాతవార్త : రెండు తెలుగు రాష్ట్రాల సహకార శాఖ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల సహకార శాఖ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి నూతన 2024 సంవత్సరం క్యాలెండర్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చేతుల మీదుగా ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... రెండు తెలుగు రాష్ట్రాల ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిజేస్తు రెండు తెలుగు రాష్ట్రాలు ఒకటిగా కలిసి ఒకే సంఘముగా ఉండటం అభినందనీయమన్నారు.ఇలాంటి సందర్భాలు ఉద్యోగుల హక్కుల కోసం కృషి చేయడానికి దోహదపడుతుందని తెలియజేశారు. రెండు తెలుగు రాష్ట్రాల ఉద్యోగుల కలిసి ఉండే విధంగా కృషి చేసిన ఉమ్మడి అధ్యక్షులు డాక్టర్ డి.భీంరాజ్, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్, టాండన్ మొత్తం కార్యవర్గాన్ని మరియు ఉద్యోగులను అయన అభినందించారు. అంతేకాకుండా ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం కొరకు పలు సూచలను చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి రాష్ట్రంలోనే అత్యంత తక్కువ మెజార్టీతో ఓటమి చెందిన పామెన భీంభరత్ పాల్గొని పేద వర్గాలు తమ హక్కుల కోసం పోరాటం చేయాలంటే ఉమ్మడిగా ఉండాల్సిందేనని, భూమి కోసం, భుక్తికోసం, విముక్తికోసం పోరాటాలు చేయాలన్నా, ఎందరో మహానీయులు నేర్పిన హక్కులకోసం పోరాటాలు చేయాలన్నా ఉమ్మడి పోరాటాలే ఏకైక మార్గమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ భీంరాజ్, కార్యదర్శి ఎస్.శ్రీరామ్, ఉపాధ్యక్షులు మాలోత్ వాల్యా నాయక్, బి.వసంత,అంబర్‌సింగ్, కె.రవీందర్, తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు రవీందర్, కార్యదర్శి పాకాల యాదగిరి,కోశాధికారి భూక్యారాజుల, అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్, శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మల్లేష్, రేణుక, శశాంక్, సాయి కిరణ్, ప్రజా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తూంకుంట ప్రజాపాలనలో అందిన దరఖాస్తులు

శామీర్‌పేట, జనవరి 5, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో తూంకుంట మున్సిపాల్టీలోని 16వార్డులలో 20కౌంటర్లలో ధరఖాస్తులను అధికారులు, సిబ్బంది ప్రజల నుంచి స్వీకరించారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రజల నుంచి అభయహస్తం, రేషన్‌కార్డుల కోసం ధరఖాస్తులను స్వీకరించారు. దీనిలో అభయహస్తంకు సంబంధించి 596 ధరఖాస్తులు, రేషన్‌కార్డుల కోసం 262 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు ధరఖాస్తులు అభయహస్తంకు మొత్తం ధరఖాస్తులు6065, రేషన్‌కార్డుల కోసం మొత్తం ధరఖాస్తులు 1852 అందినట్లు తూంకుంట మున్సిపల్ కమిషనర్ జైతురామ్‌నాయక్ పేర్కొన్నారు. డిసెంబరు 28వ తేదీ నుంచి జనవరి 6వరకు ప్రజా పాలన ద్వారా ధరఖాస్తులను స్వీకరించటం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇక శనివారం జనవరి 6వ తేదీతో ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ముగియనుంది. చివరి రోజున ధరఖాస్తులు ప్రజలు మిగిలిన వారంత చేసుకునే అవకాశం ఉందని చెప్పవచ్చు. తూంకుంట మున్సిపాల్టీతో పాటు శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోనూ శనివారం (జవనరి 6వ తేదీ)తో ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ముగియనుంది. మిగిలిన వారు అందరు కూడ శనివారం అభయహస్తం కోసం ధరఖాస్తులు చేసుకునే అవకాశం ఉంది.

నల్సార్‌లో ప్రారంభమైన జాతీయ సదస్సు

శామీర్‌పేట, జనవరి 5, ప్రభాతవార్త శామీర్‌పేటలోని నల్సార్ లా యూ నివర్సిటీలో కార్పోరేట్ లాస్ అండ్ గవర్నెన్స్‌లో డవలప్‌మెంట్స్ అండ్ ట్రెండ్స్ అనే అంశంపై మూడు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సు ప్రారంభమైంది. శుక్రవారం శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో సిసిజిఆర్‌టి చైర్మన్ సిఎస్‌ఆర్ వెంకటరమణ విచ్చేసి ప్రారం భించారు. నల్సార్ వైస్‌చాన్స్‌లర్ ప్రోఫెసర్ కృష్ణదేవరావు స్వాగతో పన్యాసం చేశారు. హైదరాబాద్‌లోని సిసిజిఆర్‌టి చైర్మన్ సిఎస్‌ఆర్ వెంకటరమణ ప్రారంభోపన్యాం చేశారు. ఎస్ఎల్‌యూ జోధ్‌పూర్ విసి ప్రొఫెసర్ హర్‌ప్రీత్ కౌర్ కీలక ప్రసంగం చేశారు. లంచ్ సెషన్‌లో కార్పో రేట్ చట్టాలు, భద్రతా చట్టాల యొక్క వివిధ అంశాలపై సాంకేతిక సెష న్‌లు నిర్వహించబడ్డాయి. ఈ నెల 5,6,7 తేదీలో నల్సార్‌లో జాతీయ సదస్సు జరుగుతుందని నల్సార్ వర్గాలు తెలిపాయి.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శశాంక్

ప్రతి శాఖలో ఈ ఆఫీసు ద్వారా కార్యకలాపాలు చేపట్టాలి : కలెక్టర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్,జనవరి 5 ప్రభాతవార్త : ప్రతి శాఖలో ఈ ఆఫీసు ద్వారా కార్యకలాపాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక్ అన్నారు. కలెక్టర్ శశాంక్ రంగారెడ్డి జిల్లాలో నూతనంగా చార్జ్ తీసుకున్నందున జిల్లా అధికారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని, కార్యాలయాలలో ఫైల్‌లను పెండింగ్‌లో పెట్ట కుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి శాఖలో ఈ ఆఫీసు ద్వారా కార్యకలాపాలు నిర్వహించాలని తెలి పారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రతిమసింగ్, భూపాల్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులను తప్పులు లేకుండా వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి

శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

వికారాబాద్,జనవరి 05, ప్రభాతవార్త: ప్రజా పాలనలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఎలాంటి తప్పులు దొరలకుండా వెబ్‌సైట్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారా యణరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాల యంలోని సమావేశ మందిరంలో కంప్యూటర్ ఆపరేటర్లకు ప్రజాపా లన దరఖాస్తుల డాటా ఎంట్రీ నమోదుపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ప్రజాపాలన దరఖాస్తులను వెబ్ సైట్ లో నమోదు చేసేందుకు 57 టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి టీంలో 20 మంది కంప్యూటర్ ఆపరేటర్లు ఉంటా రన్నారు. అన్ని మండల కేంద్రాలలో సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతిరోజు రెండు షిఫ్టులలో 10 మంది చొప్పున డాటా ఎంట్రీ చేయాల్సి ఉంటుందన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా పనులు చేపట్టాలని, ఒక్క టీం ప్రతి రోజు వెయ్యి దరఖాస్తులను అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు లన్నింటిని ఈనెల 17 వరకు పూర్తి చేయాలని సూచించారు. ఆధార్, రేషన్ కార్డు, సెల్ నంబర్లను పూర్తి జాగ్రత్తతో తప్పులు లేకుండా నమోదు చేయాలని అన్నారు. ఆన్ లైన్ లో ఒక దరఖాస్తు అప్లోడ్ చేసేందుకు ఐదు రూపాయలు చొప్పున చెల్లించడం జరుగుతుందని, పనిచేసే వారందరికీ అక్కడే భోజనం, నీటి సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎంట్రీ చేసిన దరఖాస్తులు ఒక్కటి కూడా గల్లంతు కాకుండా పూర్తి జాగ్రత్త వహించి భద్రపరచాలన్నారు. దరఖాస్తు

ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం కమిటిని వేయాలి

తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం

సమావేశంలో అభివాదం చేస్తున్న డాక్టర్ చీమా శ్రీనివాస్

సైఫాబాద్, జనవరి 5 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమ కారులు ఆత్మగౌరవం, సంక్షేమం కోసం కృషి చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి 'తెలంగాణ ఉద్యమ కారులు ఆత్మీయ బంధువు' అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ధన్యవాదములు తెలిపింది. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం ఛైర్మన్ డాక్టర్ చీమా శ్రీనివాస్ మాట్లాడుతూ అమరుల బలిదానాలతో, తెలంగాణ ఉద్యమ కారుల పోరాటాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ఉద్యమ కారులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ఉద్యమ కారుల ద్రోహిగా కెసిఆర్ మారి ఉద్యమ కారుల పేరును కూడా ఎత్తకుండా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమ కారుల ఆవేదనను అర్థం చేసుకున్న కాంగ్రెస్ నేతలు రేవంత్‌రెడ్డి, శ్రీధర్‌బాబు తమ సంక్షేమం కోసం ఎన్నికల మ్యానిఫెస్టోలో 250 గజాల స్థలం, పెన్షన్ మంజూరు చేర్చడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 7వ తేదీ నుంచి 17 లోక్‌సభ నియో జవర్గాల్లో సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞత సభలను నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఉద్యమ కారులను గుర్తించడానికి ప్రభుత్వం ఒక కమిటిని వేయాలని, వారి సంక్షేమానికి 'సంక్షే మ బోర్డు'ను ఏర్పాటు చేసి 10 వేల కోట్లు బడ్జెట్ కేటాయిం చాలని, గుర్తింపు కార్డులు పంపిణి చేయాలని, ఉద్యమ కారులను తెలంగాణ స్వరాష్ట్ర సాధకులుగా గుర్తించాలని, పెన్షన్ సౌకర్యం, ఉచితంగా బస్, రైల్‌లో ప్రయాణ సౌకర్యం కల్పించాలని, ఆరోగ్య కార్డుకు 20 లక్షల జీవిత బీమా, నిరుద్యోగ విద్యార్థులకు 50 లక్షలు వడ్డీలేని రుణాలు పంపిణి చేయాలని ఆయన సిఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫోరం నాయకులు పి.సురేందర్‌రెడ్డి, రాములు, విష్ణువర్ధన్, జంగా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

మాజీ కేంద్ర మంత్రి సర్వే

బేగంపేట జనవరి 5,ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని,పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు.శుక్రవారం బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ తాతాచారి కాలనీలో ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు కేంద్రాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా దరఖాస్తు కేంద్రంలో అందిస్తున్న సేవలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసు కోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు జరిగిన మేలు ఏమి లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద, బడుగు, బలహీన వర్గాలకు భరోసానిచ్చే పార్టీ అన్నారు. కేంద్రాల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాలైన ఏర్పా ట్లు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్వే వెంట కాంగ్రెస్ నాయకులు హౌసేటోచర్, జయపాల్, జాన్, రమగళ్ల రమాదేవి, టిఎం యాదగిరి,అరుణ్ ఉన్నారు.

టిఎన్‌జిఓ ఉద్యోగుల క్రీడా పోటీలు

గన్‌ఫౌండ్రి,జనవరి 5ప్రభాతవార్త: తెలంగాణ టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో రెండవ రోజు టిఎన్‌జిఓ ఉద్యోగుల క్రీడా పోటీలు జరిగాయి.ఐజి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, ఆర్.అండ్.బి,విద్యాశాఖ, ఈఎస్ఐ,ఐటిఐ,వాటర్ వర్క్స్,డెంటల్ కళాశాల,స్టేట్ సెంట్రల్‌లైబ్రరీ డిగ్రీ కళాశాల,ఉస్మానియా ఆసుపత్రి,ఉస్మానియా మెడికల్ కళాశాల,పబ్లిక్‌గార్డెన్స్,పక్స్‌బోర్డు జట్లు క్రికెట్ ఆడాయి. ఈకార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్‌కుమార్, సభ్యులు ఖాలీద్ అహ్మద్,వైదికశాస్త్రి,శ్రీధర్‌నాయుడు, ముఖీంఖురేషీ,మహ్మద్ వహిద్ తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికలకు ముందే రిజర్వేషన్ల అంశం పరిష్కరించాలి

ముదిరాజ్ ఎంప్లాయిస్-ప్రొఫెషనల్స్ అసోసియేషన్

సమావేశంలో మాట్లాడుతున్న పులి దేవేందర్ ముదిరాజ్

హైదరాబాద్, జనవరి 5,ప్రభాతవార్త: లోక్‌సభ ఎన్నికలకు ముందే ముదిరాజ్‌ల రిజర్వేషన్ అంశం పరిష్కరించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ -ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మోపా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం సోమాజిగూడలోని మెపా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు కేవలం ముదిరాజ్‌లను ఓట్లకోసమే వాడుకుం టున్నాయన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ముందే ముదిరాజ్‌ల రిజర్వేషన్ అంశం తేల్చాలని ..లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్లపల్లి సంజీవన్‌కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ మెపాను అన్నిజిల్లాల్లో గ్రామస్థాయిలో బలోపేతం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దారమోని సురేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సందారం వెంకటయ్య, గుంటి సత్యనారాయణ, సంధోళ్ల వెంకటయ్య, విజయకు మార్, దుద్యాల వెంకటయ్య, వేణుగోపాల్ పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బస్సులు నడపాలి : ఎబివిపి

విలేకర్ల సమావేశంలో పాల్గొన్న కోఠీ జిల్లా ఎబివిపి కన్వీనర్ సభావట్ కళ్యాణ్, ప్రతినిధులు

చార్మినార్, జనవరి 5 ప్రభాతవార్త : కళాశాల విద్యార్థులకు ప్రత్యేకంగా ఆర్‌టిసి నడిపించాలని కోఠీ జిల్లా ఎబివిపి కన్వీనర్ సభావట్ కళ్యాణ్ అన్నారు.ఎబివిపి సిటీ కళాశాల ఖాళ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించటం వల్ల విద్యా ర్థులు ఇబ్బందులకు గురిపుతున్నారని,సమయానికి కళాశాలల కు రాలేక పోతున్నారని తెలిపారు.ప్రభుత్వం ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బస్సులు నడిపంచాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎబివిపి సిటీ కళాశాల అధ్యక్షులు సజన్,నగర కార్యదర్శి రాహుల్,కళాశాల కార్యదర్శి జితేందర్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శ్రీ కాంత్,కో కన్వీనర్ సాయి,హైమావతి,చందన, రోహిత్,ప్రశాంత్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

సింహవాహినీ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

పూజ కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ ఎసిపి రుద్రభాస్కర్

చార్మినార్, జనవరి 5 ప్రభాతవార్త : పాతబస్తీ లాల్‌దర్వా జలోని శ్రీ సింహ వాహినీ అమ్మవారి మందిరంలో చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరం కమిటి ప్రతినిధులు ఎసిపి రుద్ర భాస్కర్‌ను శాలువ కప్పి సన్మానించారు. అన్నదానంలో వందలాదిమంది పాల్గొన్నారు.

ఉరివేసుకుని యువకుని ఆత్మహత్య

బేగంపేట జనవరి 5,ప్రభాతవార్త : ఒక యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.బేగంపేట అన్నానగర్‌లో నివసించే జి.మల్లయ్య పెద్దకుమారుడు జి.వెంకటేష్(25)మానసిక సమ స్యతో ఇబ్బంది పడుతుండటంతో కుటుంబసభ్యులు సంవ త్సరం నుంచి అతనికి చికిత్స చేయిస్తున్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స తీసుకుని తల్లితో కల్సి వెంకటేష్ ఇంటికి చేరుకున్నాడు.కొడుకును ఇంట్లో ఉంచిన తల్లి పనికి వెళ్లింది.తిరిగి సాయంత్రం గం 7ల సమయంలో ఇంటికి వచ్చింది.గది తలుపు లోపలి నుంచి గడియ పెట్టి ఉండటంతో అనుమానంతో కిటికీ లోనుంచి చేయిపెట్టి తలుపు తీసి చూసింది.ఈ సమయంలో వెంకటేష్ చీరెతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు.తల్లి కేకలు వేయడంతో ఇరుగు పొరుగు వారు అక్కడికి చేరుకున్నారు. వారు అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు.సంఘటనా స్థలానికి చేరుకుని అంబులెన్స్ సిబ్బంది వెంకటేష్ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.తండ్రి మల్లయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసారు.ఎస్సై ప్రమోద్‌కుమార్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.?

ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని అమలు చేయాలి

కంటోన్మెంట్, జనవరి 5 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని అమలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన శుక్రవారం సిఎం క్యాంప్ కార్యాలయం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచారల చట్టాన్ని అమలు చేయడంలో రెవన్యూ, పోలీస్ ఉన్నతాధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి.బి.ఎఫ్.నాయ కులు పి.శంకర్, పులి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభయ హస్తం పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : కొత్త సంజీవరెడ్డి

కంటోన్మెంట్,జనవరి 5 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన అభయ హస్తం పథకాలను అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని ఆర్టీసి మాజీ చైర్మన్ కొత్త ుసంజీవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కంటోన్మెంట్ 6వ వార్డు తాడ్‌బండ్‌లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే ప్రజలకు సిబ్బంది సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ భరత్, స్వరూప, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మర్రి రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కంటోన్మెంట్ బిఆర్ఎస్ నేతలు

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బిఆర్ఎస్ నేతలు ముప్పిడి మధుకర్, చొల్లేటి రమేశ్ తదితరులు

కంటోన్మెంట్, జనవరి 5 ప్రభాతవార్త: మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని శుక్రవారం బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కంటోన్మెంట్ బిఆర్ఎస్ నేతలు ముప్పిడి మధుకర్, చొల్లేటి రమేశ్, ప్రవీణ్ యాదవ్, రాంమోహన్, శేఖర్ ముదిరాజ్, భాస్కర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఒఎస్‌డిని కలిసిన వాణిజ్యపన్నులశాఖ ప్రతినిధులు

బేగంబజార్,జనవరి 5ప్రభాతవార్త: తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయంలో ఓఎస్‌డిగా నియమితులైన తెలంగాణ స్టాంప్స్,అండ్ ఐజి రిజిస్ట్రేషన్ వేముల శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా తెలంగాణ వాణిజ్య పన్నుల నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు.ఈమేరకు ఓఎస్‌డిగా నియమితులైన వేముల శ్రీనివాస్‌కు అసోసియేషన్ అధ్యక్షులు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి రహమత్‌అలీ,అసోసియేట్ అధ్యక్షులు హరి ప్రసాద్,కోశాధికారి దేవులపల్లి శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు ఎం.మధు బొకె అందచేశారు.

జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పి.శ్రీనివాసరావు

కుత్బుల్లాపూర్, జనవరి 5 ప్రభాతవార్త : జీడిమెట్ల పోలీ స్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పె క్టర్‌గా పి.శ్రీనివాసరావు పదవీ బాధ్యతలు చేపట్టారు. మాదాపూర్ సి.సి.ఎస్ లో సర్కిల్‌ఇన్‌స్పెక్టర్‌గా వున్న పి.శ్రీనివాసరావు జీడిమెట్ల లా ఆండ్ ఆర్డర్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించగా జీడిమెట్ల లో ఇప్పటివరకు బాధ్యతలు నిర్వర్తించిన పవన్ శంషాబాద్ సి.సి.ఎస్‌కు బదిలీపై వెళ్లారు. ఈసందర్భంగా నూతనంగా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావుకు సబ్‌ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది స్వాగతం పలికారు.

ఎమ్మెల్యే మాగంటిని కలిసిన రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు

యూసుఫ్‌గూడ, జనవరి 5, ప్రభాతవార్త : గుర్తింపు పొందిన పాఠశాలల సమస్యల పరిష్కారానికి తగిన విధంగా కృషి చేస్తానని హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, జూబ్లీహిల్స్ శాసనస భ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. శుక్రవారం శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా అసోసియేషన్ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అగస్టీన్ ఉమా మహేశ్వ ర్‌రావు, కుత్బుద్దీన్, ఎన్.విజయ్‌కుమార్, శ్రీకాంత్, సుధాకర్, రమణ, గోపాల్‌రావు, దస్తగిరి అంజనారావు పాల్గొన్నారు.

కమర్షియల్ సిలెండర్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

చార్మినార్,జనవరి 5 ప్రభాతవార్త : నిబంధనలకు విరుద్ధంగా ఇంటో ల్ల కమర్షియల్ గ్యాస్ సిలెండర్లు పెట్టుకుని అమ్ముతున్న ఓ వ్యక్తిని హుస్సేనీఆలం పోలీసులు అరెస్ట్ చేశారు.అతని వద్ద నుంచి ఎనిమిది కమర్షియల్ సిలెండర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.హుస్సేనీఆలం ఇన్‌స్పెక్టర్ సురేందర్ కథనం ప్రకారం.. గులాబ్‌సింగ్‌బౌలి ప్రాంతానికి చెందిన సతీష్ (40) ఇంట్లో కమర్షియల్ గ్యాస్ సిలెండర్లు అమ్ము తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు దాడి జరిపి అతని వద్ద నుంచి 8సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. సతీష్‌పై కేసు నమోదు చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

అనుమతిలేని సెల్లార్ పనుల నిపివేత

సెల్లార్‌లో నిర్మాణ పనుల్ని తొలగిస్తున్న ఏసీపీ సుస్మిత, టీపీఎస్‌సోమేశ్వర్

కూకట్‌పల్లి, జనవరి 5 ప్రభాతవార్త: కూకట్‌పల్లి సర్కిల్ హైదర్‌నగర్ డివిజన్ శాతవాహననగర్ ప్లాట్ నెంబర్ 197లో ఎలాంటి అనుమతులు లేనప్పటికీ కొన సాగుతున్న సెల్లార్ పనుల్ని టౌన్‌ప్లానింగ్ అధికారులు అడ్డుకున్నారు. సెల్లార్ పనులు జరుగుతున్నాయనే విషయం తెలిసిన వెంటనే కూకట్‌పల్లి సర్కిల్ 24 ఏసీపీ సుస్మిత, టీపీఎస్ సోమేశ్వర్‌తోపాటు మున్సిపల్ సిబ్బంది వెళ్ళి సెల్లార్ నిర్మాణ పనుల్ని తొలగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నిబందనలకు విరుద్దంగా సెల్లార్లలో ఎలాంటి కట్టడాలు నిర్మించినా తొలగిస్తామన్నారు. అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేయడంతోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డ్రైనేజీ, మంచినీటి సమస్యలను పరిష్కరించాలి

హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాలలో డ్రైనేజీ, మంచినీటి సమస్యలపై డివిజన్ కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మీరామన్‌గౌడ్ శుక్రవారం నారాయణగూడలోని వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ రామకృష్ణ, డిజిఎం సన్యాసిరావులకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కింగ్‌కోఠిలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా, హిమాయత్‌నగర్‌లని వై జంక్షన్‌లో డ్రైనేజీ పొంగిపొర్లుతున్నాయని వెంటనే బాగు చేయాలని కోరారు. అలాగే విఠల్‌వాడిలో శాంక్షన్ అయిన పనులను, హిమాయత్‌నగర్‌లోని స్ట్రీట్ నెంబరు 9లో వాటర్ వర్క్స్‌ను పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు రామన్‌గౌడ్, పడాల శ్రీనివాస్, మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువ కవయిత్రులకు వచనకవిత అధ్యయన శిబిరం

నాంపల్లి, జనవరి 5 ప్రభాతవార్త : తెలంగాణ సారస్వత పరిషత్తు ఇటీవల నిర్వహించిన యువ రచయిత్రుల సమ్మేళనానికి కొనసాగింపుగా వచ్చేనెల ఫిబ్రవరి 11వ తేదీన యువ కవయిత్రులకు వచన కవిత్వంలో అధ్యయన శిబిరం నిర్వహించాలని నిర్ణయించినట్లు పరిషత్తు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, డా. జుర్రు చెన్నయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ బొగ్గులకుంట తిలక్‌రోడ్‌లోని సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఉదయం 9నుండి సాయంత్రం 5.30గంటల వరకు సాగే ఈ శిబిరంలో కవిత్వ భాషాశైలి, శీర్షిక, వస్తువు, శిల్పం, ఎత్తుగడ, నిర్వహణ, ముగింపు మొదలైన అంశాలపై ప్రముఖ కవులు, విమర్శకులు శిక్షణ ఇస్తారని, యువ రచయిత్రుల సమ్మేళనంలో పాల్గొన్న కవయిత్రుల్లో 50మందిని వారి కవితల ఆధారంగా ఎంపిక చేసినట్లు, ఇంకా ఎవరైనా ఔత్సాహికులు పాల్గొనదలిస్తే ఇటీవల వారు వ్రాసిన స్వీయ కవితను, ఇతర తమ వివరాలతో దరఖాస్తు పంపితే పరిశీలించి ఎంపిక చేస్తామన్నారు.

ప్రతిభతో ఏదైనా సాధించవచ్చు: నటి లక్ష్మి మంచు

జాతీయ, అంతర్జాతీయ టోర్నమెంటులలో అవార్డులు సాధించిన పారా అథ్లెట్లతో ముఖ్య అతిథి నటి,నిర్మాత మంచులక్ష్మి, ఏఎంఎఫ్‌ట్రస్టీ ఫాస్ట్ మిసెస్ ఇండియా ఎంటర్ పెన్యూర్ శిల్పారెడ్డి

బేగంపేట జనవరి 5,ప్రభాతవార్త : ప్రతిభ ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని,వారికి అంగ వైకల్యం అనేది ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డు రాదని పారా అథ్లెట్లు మరోసారి నిరూపించారని నటి,నిర్మాత లక్ష్మీ మంచు అన్నారు.ఆదిత్యా మెహతా ఫౌండేషన్ ,జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో శుక్ర వారం రసూల్ పురా లోని ఆదిత్యా మెహతా ఫౌండేషన్‌లో ముఖ్య అతిథి గా హాజరైన నటి లక్ష్మీ మంచు పారా అథ్లెట్లను సత్కరించారు. ఇటీవల జరిగిన వరల్డ్ ఎబిలిటీ గేమ్స్ వంటి అంతర్జాతీయ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు,ఆసియా క్రీడల్లో పాల్గొని పారాలింపిక్స్ 2024కు అర్హత సాధించిన క్రీడాకారులకు సత్కారం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నటి, నిర్మాత,లక్ష్మీ మంచు, ఏఎంఎఫ్‌ట్రస్టీ ఫాస్ట్ మిసెస్ ఇండియా ఎంటర్ పెన్యూర్ శిల్పారెడ్డి,ఎన్ఎండీసీ ఛైర్మన్ అమితన్ ముఖర్జీ,కంటోన్మెంట్ సీఈఒ. మధుకర్ నాయక్,జేఎన్‌వీ సౌత్ రీజియన్ హెడ్ డిప్యూటీ కమీషనర్ గోపాల్‌కృష్ణ,ఏఎంఎఫ్ ఫౌండర్ ఆదిత్యమెహతా తదితరులు పాల్గొన్నారు.జావెలిన్ లో కాస్యం తో పాటు డిస్కస్ త్రో,షాట్‌పుట్‌లో జ్యోతి(15) రజత పతకం గెల్చుకున్నారు.ప్రశాంత్ హ్యాండ్ సైక్లింగ్‌లో కాస్యం సాధించారు.డిస్కస్‌త్రోలో వేణు స్వర్ణపతకం కైవసం చేసుకున్నారు.

నేడు నాచారం డీపీఎస్ క్యాంపస్‌లో సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం

నాచారం, జనవరి 5 ప్రభాతవార్త: నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ క్యాంపస్‌లో శనివారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్స వ వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నట్లు డీపీఎస్, పల్లవి స్కూల్స్ ఛైర్మన్ మల్కాకొమురయ్య,ఏరైట్ ఇన్ఫో టెక్నాలజీ సంస్థ డైరెక్టర్ గోనే శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ శ్రీశ్రీత్రిదండి శ్రీ రామానుజ చినజీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్స వ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు వెల్లడించారు. సాయంత్రం 3.30కు జరుగనున్న శ్రీరామచంద్ర స్వామి కళ్యాణ మహోత్స వానికి ప్రజలలు పాల్గొని విజయవంతం చేసి తీర్థప్రసాదాలు తీసుకొని వెళ్లాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ వేడుకకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మరో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, రాజ్యసభసభ్యుడు డా.కె.లక్ష్మణ్ హాజరుకానున్నట్లు చెప్పారు.

తాళ్లగడ్డలో శాస్త్రోక్తంగా సాగుతున్న "బొడ్రాయి" పూజలు

పెద్ద ఎత్తున పాల్గొన్న స్థానిక ప్రజలు

తాళ్లగడ్డలో శాస్త్రోక్తంగా జరుగుతున్న బొడ్రాయి నాభిశీల ప్రతిష్ట పూజలలో పాల్గొన్న భక్తజనులు

మెహిదీపట్నం, జనవరి 5 ప్రభాతవార్త : కార్వాన్‌లోని తాళ్లగడ్డలో వేద పండితుల మంత్రోచ్చరణలు, మం గళ వాయిద్యాల మధ్య శాస్త్రోక్తంగా "బొడ్రాయి" నాభిశీల ప్రతిష్టా పూజలు జరుగుతున్నా యి. పండితులు అవ ధూత శర్మ, హరిహర శర్మల ఆధ్వర్యం లో ఈనెల 4.వ,తేదీ సాయంత్రం బొడ్రాయి నాభిశీలను మహిమాన్విత దర్బార్ మైసమ్మ ఆలయం నుంచి తోట్ల పోచమ్మ ఆలయం వరకు భారీ భక్తజనుల జయ జయ ధ్వనుల మధ్య ఊరేగింపు నిర్వహించారు. 5.వ,తేదీన ఉదయం 9.గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, కంకణ దీక్షధారణం, ప్రధాన కలశం, వాస్తు యోగిని క్షేత్ర పాలక, అగ్ని ప్రతిష్ట, లక్షణోద్దారణ, పర్యగ్నికరణ, జలాధివాసము, ధాన్యాదివాసము, శాలార్జన, హోమం, నీరాజనం, మంత్రపుష్పము, ప్రసాద వితరణ కార్యక్రమా లు ఘనంగా జరిగాయి. ఈ నెల 7.వ,తేదీ వరకు ఈ బొడ్రాయి పూజలు జరుగుతాయని వేద పండితులు వివరించారు. ఈ వేడుకలలో అధ్యక్షులు ఆకుల రాజుగోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నారెడ్డి దుర్గా దాస్ యాదవ్, తాళ్లగడ్డ యూత్ అసోసియేషన్ సభ్యులు,పుర ప్రముఖులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

దేవాలయ భూముల కబ్జాలను అడ్డుకోవాలి

ఖానాపూర్ సర్వే నెంబర్ 65.లో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయ భూమిలో కబ్జాలు అడ్డుకోవాలిన తహసీల్దార్‌కు వినతి

నార్సింగి, జనవరి 5 ప్రభాతవార్త : గండిపేట మండలం ఖానాపూర్ గ్రామ సర్వే నెంబర్ 65.లో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయ భూమిలో జరుగుతున్న కబ్జాలను అడ్డుకోవాలని కోరుతూ ఖానాపూర్ ప్రజలు తహసీల్దార్ గోవర్ధన్‌కు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ శతాబ్దాల కాలంగా ఆంజనేయ స్వామి దేవాలయం ఉందని, దానికి కేటాయించిన భూములున్నాయన్నారు. ఇటీవల కొందరు వ్యక్తులు కొద్ది కొద్దిగా రేకుల షెడ్లు వేసుకుంటూ ఆలయ భూములను కబ్జా చేస్తున్నారని, పలుమార్లు అడ్డుకున్నామని వివరించారు. ఆలయ భూములలో కబ్జాలు జరుగుతున్న విషయం తెలుసుకున్న ఖానాపూర్ గ్రామ పెద్దలు, యువకులు, హిందూ ధార్మిక సంఘాలు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున అక్కడికి వచ్చి కబ్జాలు తొలగించాని ఆందోళన చేశారన్నారు. వెంటనే కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ఆలయ భూములను పరిరక్షించాలని తహసీల్దార్ గోవర్ధన్‌కు విన్నవించామన్నారు. ఖానాపూర్ గ్రామస్థుల వినతిపత్రం అందుకున్న తహసీల్దార్ ఆ భూమి ఆలయానికి వస్తుందా? ఇతరులకు వర్తిస్తుందా? పరిశీ లించి, చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన వారిలో ఖానాపూర్ పుర ప్రముఖులు, హిందూ సంఘాల ప్రతినిధులు మన్నె విఠలయ్య, కన్నయ్యగారి వెంకటేష్, దుద్దాల లక్ష్మీనారాయణ, దుద్దాల రాజు, మాచెర్ల రాజు, విఠల్‌రెడ్డి, తోల్‌కట్ట కృష్ణ, ప్రశాంత్ యాదవ్, మెండె నాగేష్, చిక్కిరి భిక్షపతి యాదవ్, మన్నె సురేష్, నరేష్, ఉపేందర్, రఘుపతి, రవి, విష్ణువ

ఆమనగల్లు కోర్టు భవన నిర్మాణం చేపట్టండి

ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

ఆమనగల్లు, జనవరి05, ప్రభాతవార్త: ఆమగనల్లు జూనియర్ సివిల్ కోర్టుకు సొంత భవన నిర్మాణం చేపట్టాలని ఆమనగల్లు బార్ అసోషియేషన్ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరింది. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అనువైన స్థలంలో విశాలంగా సొంత భవనం నిర్మాణం ఉండాలని వారు కోరారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని బార్ అసోషియేషన్ కార్యాలయంలో శుక్రవారం న్యాయవాదులు కల్వకుర్తి ఎమ్మెల్యేగా ఎంపికైన కసిరెడ్డి నారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే వారితో ఇష్టాగోష్టిగా మాట్లా డారు. ఈసందర్భంగా న్యాయవాదుల బృందం మాట్లాడుతూ ప్రస్తుతం కోర్టు నిర్వహిస్తున్న స్థలంలో 5ఎకరాలు కేటాయించి సొంత భవనం నిర్మించేందుకు కృషి చేయాలని కోరారు. మండల పరిషత్ స్థలం కోర్టు వినియోగదారులకు అనువైన స్థలంగా వారు వివరించారు. దీంతో ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ తహశీల్దార్‌తో మాట్లాడి కోర్టు సొంత భవనానికి కావలసిన స్థలం అన్వేషిస్తామని తెలిపారు. వృత్తిలో న్యాయవాదులు కొంత మానవతా దృక్పథాన్ని అవలంభించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. నిస్వార్థంతో పేదలకు న్యాయ సేవలందించే ఒరవడిని అనుసరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బార్ అసోషియేషన్ ప్రతినిధులు లక్ష్మణశర్మ, ఉపాధ్యక్షులు యాదిలాల్, మల్లెపల్లి జగన్, ప్రచార కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, న్యాయవాదులు వెంకట్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, జమాల్‌అహ్మద్, రామకృష్ణ, ఎర్రవోలు శేఖర్, మధు, వస్పుల మల్లేశ్, సంతోష్, గణేశ్, దేవేందర్, శేఖర్, మల్లేశ్, మధు తదితరులు ఉన్నారు.

చెన్‌గోముల్‌లో ఇంటింటికి అక్షింతలు వితరణ

పూడూరు మండలం చెన్‌గోముల్ గ్రామంలో గడపగడపకు అక్షింతలు అదజేస్తున్న బిజెపి నాయకులు

పూడూరు, జనవరి 5, ప్రభాతవార్త : రామజనమ్మభూమి అక్షింతల వితరణ గడపగడపకు అందజేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తామని పలువురు బిజెపి నాయకులు అన్నారు.శ్రీరామ జన్మభూమి నుండి వచ్చిన అక్షింతలను శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ గ్రామంలో ఇంటింటికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామజన్మ భూమినుండి వచ్చిన అక్షింతలను కుల,మతాలకు అతీతంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి నాయకులు కన్న య్యెల్ల రాజు,నాయకులు రాజేష్‌గౌడ్,అనంతరాములుగౌడ్, యాదిరెడ్డి, అంజయ్యగౌడ్,పాండు తదితరులు పాల్గొన్నారు.

హైమాక్స్ లైట్లు బాగు చేయాలి

పంచాయతి కార్యదర్శికి వినతిపత్రం సమర్పిస్తున్న వార్డు మెంబర్లు కాటన్‌పల్లి వతుహిపాల్, మోత్కూరి వెంకటేష్

కుల్కచర్ల; జనవరి 05 ;ప్రభాతవార్త; గత కొన్నిరోజులుగా నిరుపయోగంగా ఉన్నహైమాక్స్ లైట్లు బాగు చేయాలని వార్డు మెంబర్లు కాటన్‌పల్లి మహిపాల్,మోత్కూరి వెంకటేష్ తెలిపారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల గ్రామ పంచాయతి కార్యాలయంలో హైమాక్స్ లైట్లు వెలగడం లేదని పంచా యతి కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ దెశానికి పట్టు కొమ్మల్లాంటి పల్లెటూళ్లలో ఆర్బాటంగా ఏర్పాటు చేసిన హైమాక్స్ వీది దీపాలు అలంకార ప్రాయంగా మారాయి. కొన్ని రోజులుగా కాంతులను వెదజల్లిన వీదులు నేడు అందకారాన్ని తలపిస్తున్నా యని వారు తెలిపారు.కుల్కచర్ల ప్రదాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన లైట్లు గత కొన్ని నెలలుగా వెలగక చీకటిలో ప్రజలు వాహనదారులు రోడ్డుపై ఏర్పాటు చేసుకున్న దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఇప్పటికైన స్పందించి మర మ్మత్తులు చేయడమా లేక కొత్తవి ఏర్పాటు చేయడమా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్య క్రమంలో వార్డు మెంబర్ గొల్ల ఆంజనేయులునాయకులు కృష్ణారెడ్డి,లొడ్డ నర్సిములు పాల్గొన్నారు.

రామ నామస్మరణతో మార్మోగిన గ్రామాలు

అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను పంచుతున్న సర్పంచ్

షాబాద్, జనవరి 5, ప్రభాతవార్త : శ్రీరామజన్మభూమిలో భవ్యరామ మందిరం నిర్మాణం భారతదేశ ప్రజల చిరకాల కోరిక నెరవేరబోతుందని రుద్రారం, లక్ష్మారావుగూడ సర్పంచులు బండ స్వర్ణలత సతీష్ యాదవ్, అనితసత్తయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రుద్రారం, లక్ష్మారావుగూడ గ్రామాల్లో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను గ్రామంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... జనవరి 22న బాలరాముని విగ్రహ ప్రతిష్ట సం దర్భంగా దేశంలో ప్రతి ఇంటికి అయోధ్య క్షేత్ర ట్రస్ట్ ద్వారా అక్షిం తలు పంపిణీ చేస్తున్నారన్నారు. జనవరి 15వరకు ఇంటింటికి అక్షిం తలు పంపిణీ చేస్తారన్నారు. అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట తర్వాత అక్షింతలు తలపై వేసుకోవాలని సూచించారు. గ్రామస్థులు శ్రీనివాస్, అమృత్‌రెడ్డి, పాండురంగారెడి ్డ, శ్రీకాంత్‌రెడ్డి, చెన్నారెడ్డి, కృష్ణ తదితరులు ఉన్నారు.

బొంరాస్‌పేట్‌లో..

బొంరాస్‌పేట్,డిసెంబర్5,ప్రభాతవార్త ఃి గ్రామంలో దేవాలయంలో పెట్టిన అక్షింతలకు ప్రత్యేక పూజల నిర్వహించిన అనంతరం అయోధ్య సీతరాముల అక్షింతలను బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గ్రామంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు,బిజేపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ సీతరాముల వారి అక్షింతలను పంపిణి చేయడం జరిగింది. బిజేపి మండల అధ్యక్షులు నర్సిములు,ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు బ్రహ్మచారి,తదితరు లు పాల్గొన్నారు.

లింగంపల్లి గ్రామంలో ప్రజా పాలనలో మాట్లాడుతున్న తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

తాటిగడ్డ తండా కాంగ్రెస్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న కాంగ్రెస్ సీనియర్ నేత సుక్యానాయక్

నూరుల్లాపూర్‌లో దరఖాస్తులు సీకరిస్తున్న అధికారులు

పూడూరు మండలం పెద్ద ఉమ్మెంతాల్ ప్రజాపాలన గ్రామసభలో లబ్ధిదారులనుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

కోట్‌పల్లి, జనవరి 05, ప్రభాతవార్త; అర్హులైన ప్రతి ఒక కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివడం జరుగుతుందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో అయన పాల్గొని ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ఎన్నికల ఇచ్చిన గ్యారెంటీలను తప్పకుండా అమలు చేయడం జరుతుందన్నారు. అర్హులైన వారు ఈ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పెద్దెముల్ జట్పీటీసీ ధారసింగ్, మాజీ జట్పీటీసీ అంజయ్య, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి రాజశేఖర్,తహశీల్దార్ ఆశా జ్యోతి, ఎంపీడీఓ లక్ష్మినారాయణ,స్థానిక ఎస్సై స్రవంతి, గ్రామ సర్పంచు చంద్రకళ పాల్గొన్నారు,

పేద ప్రజలందరి కోసమే అభయాస్తం

పూడూరు, జనవరి 5, ప్రభాతవార్త : పేద ప్రజలందరికోసమే అభయాస్తం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. 6 గ్యారంటీల అమలుకోసం శుక్రవా రం పూడూరు మండల పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంకోసం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టి దరఖాస్తులను స్వీకరిరించడం జరుగుతుందని తెలియజేశారు. మండల తహశీల్దారు రమాదేవి,స్థానిక సర్పంచ్ శ్రీధర్‌గుప్తా,మండల కోఆప్షన్ మెంబర్ ఆయూబ్, మండల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి,పి రఘునాథ్‌రెడ్డి,సురేందర్, పెంటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కిష్టయ్య, సుభాష్, రాంచెంద్రయ్య, క్రిష్ణ, అల్తాఫ్, వీరేశం, వీరారెడ్డి,చౌదరి యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడీలనుంచి.. గ్రామాలకు..!

గ్రామాల్లో జన జాతరలా సాగుతున్న ప్రజాపాలన

నందిగామ, జనవరి 5, ప్రభాతవార్త: గడీలకు కంచెలు వేసుకొని నియంతృత్వ పాలన కొనసాగించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పారదోలి ప్రజాపాలనను తీసుకొచ్చిన సింరేవంత్‌రెడ్డి సర్కార్‌కు జనం జేజేలు పలుకున్నారని నందిగామ మండల కాంగ్రెస్ సీనియర్ నేత సూర్యానాయక్ స్పష్టం చేశారు. శుక్రవారం నందిగామమండలం తాటిగడ్డ తండాలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లా డారు. షాద్‌నగర్ ఎమ్మెలే ్య వీర్లపల్లి శంకర్ సారథ్యంలో నందిగామ మండలంలో కొనసాగుతున్న అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ జనజాతరను తలపిస్తూ భారీ స్పందన లభిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జటావత్ తెరియా, జతావత్ లక్ష్మణ్ నాయక్, ధనరాజ్, వినోద్‌నాయక్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

బంట్వారం,జనవరి 05 (ప్రభాతవార్త) : ప్రభుత్వం అందిస్తున్న పథకాల ు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బల్వంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని యాచారం అనుబంధ గ్రామం న ారుల్లాపూర్ లొ ప్రజాపాలన గ్రామ సభల ు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న ాతన ఏర్పడిన ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ు అమలు చేసేందుకు దరఖాస్తుల స్వీకరిస్తుందని అవసరమైన ప్రతిఒక్కరు దరఖాస్తు చేసుకొని పథకాల ు సద్వినియోగం చేసుకోవాల ని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఇన్చార్జి ఎంపిడిఓ సుశీల్ కుమార్ షిండే, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరిపల్లిలో ప్ర జాపాలన

ధారూర్, జనవరి 5, ప్రభాతవార్త: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు నేరుగా ప్రభుత్వం దృష్టికి వెళ్తుందని సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కుమ్మరిపల్లిలో గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో చెన్నారెడ్డి, లక్ష్మణ్ నాయక్, శంకర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ మండల పరిధిలో ప్రజాపాలన కార్యక్రమం

మేడ్చల్, జనవరి 5, ప్రభాతవార్త ఃి మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం తండాల్లో శుక్రవారం ప్రజాపాలన కార్యక్ర మం కొనసాగింది. తహసీల్దార్ శైలజ పర్యవేక్షణలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేయండి

దోమ.జనవరి 5 ప్రభాతవార్త.ప్రజలందరి అబివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విదాలుగా కృషి చేస్తుందనిపర్గి ఎమ్మెల్యే టి.రాంమెహన్‌రెడ్డి అన్నారు.అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమములో బాగంగ గురవారం నాడుదోమ మండల పరిదిలోని మోత్కూర్ గ్రామములో దరఖాస్తుస్వీకరణ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సం దర్భముగ ఆయన మాట్లాడుతూప్రభుత్వం అమలు చేయ బోతున్న ఆరు గ్యారంటీపథకాలు పకడ్బందిగా అమలు చేయడం జరుగుతుందని,ప్రజలు ఎలాంటి అపో హలు నమ్మవద్దని అన్నారు. యంపిపి అనుసూయ, వైస్‌యంపిపి మల్లేశం,యంపిడివో జయరాం,మోత్కూర్ గ్రామ సర్పంచ్ కేశవులు,మండల పార్టీ అద్యక్షులు విజయ కుమార్‌రెడ్డి,మాజిసర్పంచ్ యాదవరెడ్డి, రామక్రిష్ణ దనేశ్వర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కొడంగల్,జనవరి 5ప్రభాతవార్త ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చేర్మేన్ జగదీశ్వర్‌రెడ్డిలు పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అద్వర్యంలో శుక్రవారం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 10,11 వార్డులలో వార్డు సభలను మున్సిపల్ చేర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.అలాగే మండల పరిధిలోని రుద్రారం, పాటిమీదిపల్లి, భోయపల్లితండాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,నందారం ప్రశాంత్‌లు పాల్గొన్నారు. అనంతరం అధికారులు ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు.కార్యక్రమంలో సర్పం చ్‌లు, ఎంపీటీసీలు,మున్సిపల్ కౌన్సిలర్‌లు శంకర్‌నా యక్, ఆనంద్‌రెడ్డి,సాయిలు,వెంకటయ్యగౌడ్‌లతో పాటు తహశీల్దార్ విజయ్‌కుమార్,మున్సిపల్ ఏఈ రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలకు దరఖాస్తుల స్వీకరణ

కొడంగల్ రూరల్, జనవరి 5 (ప్రభాత వార్త)ఃి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలకు అధికారులు ప్రజాపాలన ద్వారా లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. శుక్రవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 9, 10వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలనలో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు శంకర్‌నాయక్, సరోజ, మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్, ఆసిఫ్‌ఖాన్, మురారి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపిడివో చెన్నారెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్

దరఖాస్తులను స్వీరిస్తున్న దృశ్యం

రుద్రారం ప్రజాపాలనలో పాల్గొన్న ఎంపీపీ

మున్సిపల్ పరిధిలో ప్రజాపాలనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

చేవెళ్ల గురుకుల పాఠశాలలో జన్య ఈవెంట్స్

మొయినాబాద్, జనవరి 5 ప్రభాతవార్త: చేవెళ్లలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో జన్య ఫౌండేషన్ వారు శుక్రవారం నిర్వహించిన జన్య సైంటిఫిక్ రంగోలి, జీవ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జన్య ల్యాబ్స్ ఇన్ ఎ బాక్స్ (జెఎల్ఐబి) కార్యక్రమంలో భాగంగా జన్య ఫౌండేషన్, బ్రిస్టల్ ఆధ్వర్యంలో సమకూర్చిన బోధనా, అభ్యాసన పరికరాల ద్వారా తరగతి గదిలో కృత్యముల ద్వారా నేర్చుకున్న సైన్స్, గణితంలో అంశాలను విద్యార్థినులు ముగ్గుల రూపంలో ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల మండల ఎంఈఓ అక్బర్, ఆలూరు ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, కందవాడ జీవ శాస్త్ర ఉపాధ్యాయులు దర్శన్ విచ్చేశారు. పశ్చిమ ప్రాంతీయ సమన్వయ అధికారి డా.శారదా వెంకటేష్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన గణిత, సైన్స్ నమూనాలు, రంగోలి చాలా చక్కగా ఉన్నాయని, దీని వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని పోటీలో ఉన్న విద్యార్థులను డా.శారదా వెంకటేష్ అభినందించారు. ఇటువంటి ప్రదర్శనల ద్వారా సృజనాత్మకత, పట చిత్రీకరణ నైపుణ్యం, పటాలలోని భాగాలు గుర్తించడం, వాటిని జ్ఞప్తికి ఉంచుకోవడం విద్యార్థులకు చాలా సులభం అవుతుందని అన్నారు. గణిత, సైన్స్ అంశాలను ఆడుతూ పాడుతూ ఎటువంటి ఒత్తిడి లేకుండా పున:శ్చరణ చేసుకోవడమనేది ఆ ప్రయత్నం ద్వారానే జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ డి.రమాదేవి అన్నారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ వినూత్న కార్యక్రమం నిర్వహించిన జన్య ఫౌండేషన్‌కు, బోధన సిబ్బంది, జన్య సభ్యుడు యాదయ్యకు ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

గంగసారం మాణెమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే

మంబాపూర్‌లో మాణెమ్మను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

పెద్దేముల్, జనవరి 5,ప్రభాతవార్త: ఇటివల ప్రమాదవాశాత్తు బాత్ రూమ్‌లో జారి పడటంతో పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు గంగసారం హర్షవర్ధన్‌రెడ్డి నాయనమ్మ అగు గంగసారం మాణెమ్మ కాలు తుంటి విరిగింది. దీంతో శుక్రవారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి మాణెమ్మను పరామర్శించి ఆమే బాగోగులు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట జడ్పిటిసి ధారాసింగ్,మండలపార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాధక్రిష్ణరెడ్డి,హరిసూధన్‌రెడ్డి, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, సాయిని శ్రీనివాస్‌రెడ్డి, కొమ్ము లాల్‌రెడ్డి, మంబాపూర్ గ్రామ కమిటి అధ్యక్షుడు మైపూస్, కోటపల్లి మార్కెట్ కమిటి డైరెక్టర్ తాడి అంజిలయ్య, గంగసారం రాజ వర్ధన్‌రెడ్డి, తలారి రాములు, మంగలి పాండు, హన్మగల్ల యాదప్ప, ముదిని పాండు, వడ్ల రాములు, మారెపల్లి బసంతురెడ్డి తదితరులు ఉన్నారు.

7న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొడంగల్,జనవరి 5ప్రభాతవార్త కొడంగల్ పట్టణంలోని ప్రాచ్య కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఈనెల 7న ఆదివారం నిర్వహిస్తున్నట్లు భవనగిరి డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ టీ.మల్లారెడ్డి తెలిపారు.కొడంగల్ పట్టణంలోని ఓరియంటల్ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు వివిధ ఉద్యోగాలు,పలు రంగాల్లో ప్రతిభావంతులుగా మన్ననలు పొందారని అన్నారు.వారందరితో కలిసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పట్టణంలోని టీటీడీ కళ్యాణ మంటపంలో ఆదివారం ఉదయం 10 గంటలకు సమావేశం అవుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అచార్యులు శ్రీమాన్ ధరూరీ శ్రీనివాసాచార్యులకు గురు పూజోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పూర్వ విద్యార్థులు,కళాశాల అభిమానులు,ఆత్మీయులు అందరూ పాల్గొనాలని కోరారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

జమియితే ఉలేమా ఏ హింద్ సేవలు అభినందనీయం

తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

తాండూరు, జనవరి 5, ప్రభాతవార్త : జమియితే ఉలేమా ఏ హింద్ సేవలు అభినందనీయమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జమియితే ఉలేమా ఏ హింద్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మౌలానా మహమ్మద్ అబ్దుల్లా అజహర్ ఖాస్మీ, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్ అతహర్ ఖాస్మీల ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జమియితే ఉలేమా ఏ హింద్ సేవలు అభినందనీయమని కొనియాడారు. సంస్థ చేస్తున్న సామాజిక సేవా, అభివృద్ధి పనులకు తన వంతు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. తాండూరు ప్రాంత ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని అన్నారు. ఎన్నికల ముందు ఇమామ్‌లు, మౌజ్‌లకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు. అంతకుముందు జిల్లా అధ్యక్షులు మౌలానా మహమ్మద్ అబ్దుల్లా అజహర్ ఖాస్మీ సంస్థ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, అబ్దుల్ రావూఫ్, తాండూరు ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కమల్‌అతహర్, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

8న గట్టుమైసమ్మగుట్ట ఆలయ టెండర్ల బహిరంగ వేలం

ఘట్‌కేసర్, జనవరి 5, ప్రభాతవార్త: ఈనెల 8న ఘట్‌కేసర్ శ్రీగట్టుమైసమ్మగుట్ట దేవస్థానంలో టెంకాయ, పూజా, టెంట్ సామాగ్రి సరఫరా హక్కులకు బహిరంగ వేలం వేయనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి ఎల్.భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శ్రీగట్టుమైసమ్మగుట్ట దేవస్థానం ఆవరణలో సోమవారం ఉదయం 11 గంటలకు దేవాదాయ-ధర్మాదాయశాఖ నియమ నిబంధనలను అనుసరించి నిర్వహించే వేలంలో ఆసక్తి కల్గిన వారు పాల్గొనాలని కోరారు. 1).కొబ్బరికాయలు, పూజాసామాగ్రి టెండర్ కాలపరిమితి 15 జనవరి 2024 నుంచి 14 జనవరి 2025 వరకు ఉంటుందని దీనికి రూ.10,000లు ధరావత్తు చెల్లించాలని తెలిపారు. 2). భక్తులకు టెంట్‌హౌజ్ సామాగ్రి సరఫరా చేసే హక్కు 15 జనవరి 2024 నుంచి 14 జనవరి 2025 వరకు కాలపరిమితి ఉంటుందని దీనికోసం రూ.10,000లు చెల్లించాలని తెలిపారు. దేవాలయ ఉద్యోగులు, ఆలయానికి బకాయిపడిన వారు వేలంలో పాల్గొనుటకు అనర్హులని, వేలంలో పాల్గొనే వారు ముందుగా దేవస్థానంలో ధరావత్తు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ధరావత్తు చెల్లించని వ్యక్తి వేలంలో ప్రత్యేక్షంగా గాని పరోక్షంగా గాని పాల్గొనే అవకాశం ఉండదని, హెచ్చుపాటదారుని వేలం పాట దేవాదాయశాఖ ఆమోదం మేరకు ఉంటుందన్నారు. వేలం పాట అయిన వెంటనే హెచ్చుపాటదారుడు వేలం సొమ్ము సగం వెంటనే చెల్లించాలని మిగతా సొమ్ము 2 రోజులలోపు చెల్లించాలని పేర్కొన్నారు. దేవస్థానం నిర్దేశించిన స్థలంలోనే సదరు దుకాణం నిర్వహించాలని, ఏడాది కాలపరిమితి ముగిసిన తర్వాత దుకాణాలను ఖాళీ చేసి దేవస్థానంకు అప్పగించాలని పేర్కొన్నారు. సమయానుకూలంగా షరతులు మార్చుటకు, ఎలాంటి కారణం చూపకుండానే వేలం పాటను నిలుపుదల, వాయిదా వేయడానికి దేవస్థానంకు సంపూర్ణ అధికారం ఉందని ఈఒ భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు.

ప్రజల నుండి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

బొంరాస్‌పేట్,డిసెంబర్3,ప్రభాతవార్త ఃి ప్రజాపాలనలో భాగంగా 7వ రోజు అల్లీఖాన్‌పల్లి,ఎన్కెపల్లి,వడిచర్ల, గ్రామాలలో ఎంపిడిఒ వెంకన్నగౌడ్,ఎంఆర్ఒ వెంకటేష్, దానయ్య, డివ్యూటీ తహసీల్దార్ రవి గ్రామసభలు నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశంను ప్రజలకు చదివి వినిపించిన అనంతరం ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవిచారి,ఏఈఒ తిప్పేస్వామి,ప్రజలు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ కరపత్రంను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుంది

బేగరి అరుణ్‌కుమార్, శ్రీనివాస్

చేవెళ్ల, జనవరి 5 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బేగరి అరుణ్‌కుమార్, శ్రీనివాస్‌లు కేంద్ర ప్రభుత్వం పనితీరుపై మండిపడ్డారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని బస్‌స్టేషన్ దగ్గర ఛలో ఢిల్లీ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్

చేగూరు కన్హాశాంతి వనంలో మళ్లీ కరోనా?

చర్చనీయాంశమైన కొత్త వేరియంట్ వైరస్

నందిగామ,జనవరి 5ప్రభాతవార్త నందిగామ మండలంలో మళ్లీ కరోనా కోవిడ్ కొత్త వేరియంట్ జేఎన్1 విజృంభిస్తుందనే అనుమానాలు పుకార్లు శికార్లు కొడుతున్నాయి. నందిగామ మండలంలోని కన్హా శాంతి వనంలో జరిగే మెడిటేషన్ కార్యక్రమాలు ఈనెల 13వరకు జరగనున్నాయని, ఈ నేపథ్యంలో దేశంలోని ప్రపంచ దేశాల నుంచి విదేశీయులు కాకపోకలు సాగపోకలు సాగించడంతో కన్హాశాంతివ నంలో వైద్యాధికారులు ముందు జాగ్రత్త చర్యగా వైద్యశిబిరం ఏర్పా టు చేసి కరోనా టెస్టులు చేస్తున్నారు. గత రెండు మూడు రోజులుగా శాంతి వనంలో ఒక్కరిద్దరికీ కరోనా సింటమ్స్ కనిపించడంతో హైద రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తుండగా ఇక్కడి ప్రజల్లో చర్చ నీయాంశమైంది. కోవిడ్ కొత్త వేరియన్ జెఎన్1వైరస్ రూపంలో వచ్చిందని అమాయక జనం నమ్మి భయాందోళన మొదలైంది. ఈ విషయమై కన్హా శాంతివనం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ను వివరణ కోరగా ప్రస్తుతం శాంతి వనంలో మెడిటేషన్ కార్యక్ర మాలు జరగడం నిజమేనని, ఈ కార్యక్రమాలు ఈ నెల 13 వరకు జరుగుతాయన్నారు. శాంతి వనంలో కరోనా ఆనవాళ్లు వచ్చినట్లు త మకు సమాచారం లేదని ఆయన తేల్చి చెప్పారు. ఇక్కడికి వచ్చే వా రంతా మాస్కులు దరించి వస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

చింతలపల్లిలో రేషన్ షాపు ప్రారంభం

షాపును ప్రారంభిస్తున్న సర్పంచ్ మంజుల యాదయ్య, చిత్రంలో డీలర్ అశోక్

ఆమనగల్లు, జనవరి05, ప్రభాతవార్త: ఆమనగల్లు మండలం చి తలపల్లి గ్రామంలో శుక్రవారం నూతన డీలర్ ఆధ్వర్యంలో చౌకధర దుకాణం ప్రారంభమైంది. గ్రామసర్పంచ్ మంజుల యాదయ్య ము ఖ్య అతిథిగా హాజరై 11వ నెంబర్ దుకాణాన్ని ప్రారంభించారు. వ్యక్తిగత కారణాలతో గత డీలర్ రాజీనామా సమర్పించడంతో ఆస్థా నం ఖాళీ అయింది. అప్పటి నుండి ఇంచార్జీ స్థానంలో ప్రజలు రేషన్ సేవలందుకున్నారు. కాగా ఖాళీ స్థానాన్ని అశోక్‌కు డీలర్ స్థానం కేటా యించడంతో సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈమే రకు అశోక్ మాట్లాడుతూ చౌకధర దుకాణంలో నాణ్యమైన సేవలంది స్తానని తెలిపారు. కార్యక్రమంలో విఠాయిపల్లి రమేశ్, దరువుల శంకర్, గండికోట శంకర్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి

సీలింగ్ ఫ్యాన్‌లను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

షాబాద్, జనవరి 5, ప్రభాతవార్త : కుర్వగూడ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నామని పూర్వ విద్యార్థులు దాదె మహేష్, రామకృష్ణ, ఆనంద్, ప్రవీణ్, నవిత అన్నారు. శుక్రవారం గ్రామంలో పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్‌లను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల బలోపే తానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు రాక మూతపడేస్థాయికి వచ్చిం దన్నారు. అలాంటి పాఠశాలను బలోపేతం చేసి ఆదర్శంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామన్నారు. పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ధనలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

అంగరంగవైభవంగా ముద్దాయిపేట శ్రీ ఎల్లమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు

ముద్దాయిపేట శ్రీ రేణుక అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే

యాలాల జనవరి5,ప్రభాతవార్త : గురువారం యాలాల మండల పరిధిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి దర్శించుకున్నారు.అమ్మవారి జాతర ఉత్స వాల్లో భాగంగా ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటి సబ్యులు ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానించి జాతర ఉత్సవాలు,ఆలయ ప్రశస్త చరిత్రను వివరించి ప్రత్యేక దర్శనం చేపించారు.ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేతో పాటు కాంగ్రేస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్,పిఏసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి,పెద్దేముల్ జడ్పీటిసి ధారా సింగ్,మాజీ గ్రంధాలయ చైర్మన్ మురళీకృష్ణగౌడు,నాయకులు బాల్‌రెడ్డి,నర్సిములు,పార్టీ అధ్యక్షలు నర్సిరెడ్డి,నాయకులు తదితరు లు పాల్గొన్నారు.అమ్మవారి జాతర ఉత్సవాలు అంగరంగభవంగా జరిగాయి.భక్తుల కోర్కెలు తీర్చే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారిగా తరలి వచ్చారు.జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా యాలాల ఎస్ఐ అరవింద్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే

మెదక్ మున్సిపాలిటీ, జనవరి5 ప్రభాతవార్త: మెదక్ ఎమ్మెల్యేగా ఎన్ని కైన మైనంపల్లి రోహిత్‌ను శుక్రవారం మెదక్ కోర్టులో బార్ అసోసియేషన్ తరపున ఘనంగా సత్కరించారు. ఈ ఆత్మీయ సత్కార కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జెన్నారెడ్డి, సెక్ర టరీ శ్రీపతిరావు, అడ్వకేట్ హౌజింగ్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ లక్ష్మణ్ కుమార్, శోభన్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, పోచయ్య, జీవన్‌రావు, పవన్ శ్రీకర్‌రావు, బాలయ్య, సుభాష్‌గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించడమే కాకుండా న్యాయవాదులతో కలిసి భోజనం చేశారు. అనంతరం రోహిత్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తా మని, న్యాయవాదులకు పెండింగ్‌లో ఉన్న హౌజ్ సైట్ ప్లాట్‌లను అందజేసేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి న్యాయవాదుల సమస్యల కృషి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. అదేవిధంగా జూనియర్ న్యాయవాదులకు వెల్ఫేర్ నుండి రావాల్సిన గౌరవ వేతనంపై కూడా సమీక్షా సమావేశంలో చర్చించడంతో పాటు సీనియర్ న్యాయవాదులకు గౌరవ వేతనం 5 వేల రూపాయలతో పాటు, 5 లక్షల రూపాయల ప్రమాద భీమాను వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సంజీవ్‌రెడ్డి, దామోదర్, లల్లూ, ప్రశాంత్‌లతో పాటు పలువురు న్యాయవాదులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి పెద్ద పీట వేస్తాం : ఎమ్మెల్యే

పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కొత్తూర్, జనవరి 5, ప్రభాతవార్త : కొత్తూర్ పురపాలిక పరిధిలోని హరిజనవాడలో రౌండ్ టేబుల్ ఇండియా అండ్ లేడీస్ సర్కిల్ ఇండియా సింగ్నోడియా సంస్థ సహకారంతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ.... రాష్ట్రంలో ఇప్పుడు తమ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు కోరుకున్న నిజ మైన ప్రజాస్వామ్య ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ప్రజందరికి నిష్పక్ష పాతంగా న్యాయబద్దమైన పాలనను అందజేస్తామని ఇందులో భాగంగా విద్యారంగానికి పెద్దపీట వేస్తామన్నారు. గత ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి విరుద్దంగా కొత్తూర్ మండలంలోని సిద్దాపూర్ గ్రామపరిధిలో అన్యాయంగా పేద ప్రజలకు కేటాయించబడిన 378ఎకరాల అసైన్డ్ భూములను టీఎస్ ఐపాస్ ద్వారా లాక్కొని వివిధ రకాల సంస్థలకు కేటాయించి నిరుపేద ప్రజలకు అన్యాయం చేసిందని కాబట్టి తాము తక్షణమే ఈ వ్యవహారంపై విచారణ ప్రారంభించి పేదల నుండి లాక్కొన్న 378 ఎకరాల అసైన్డ్ భూములను తిరిగి ప్రజలకు అందేలా చేస్తామని ఇందుకు సంబంధించి తగు చర్యలు తీసుకోవడం ప్రారంభమైందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్మెన్ డోలి రవి, కౌన్సిలర్ ప్రసన్నలతయాదయ్య, మాదారం నరసిం హాగౌడ్, సీనియర్ నాయకులు గోపాల్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, సుదర శ్‌న్‌గౌడ్, దేవేంద ర్‌ముదిరాజ్, శివశంకర్‌గౌడ్, జె.శ్రీనివాస్‌గౌడ్, జె.శివ, జోగు బాల్‌రాజ్, కె.లక్ష్మయ్య, చిలకమర్రి నరసింహ, కె.సురేందర్, సత్తయ్య, జ్ఞానేశ్వర్, తేజేశ్వర్, తుప్పర నరసింహ, పట్టణవాసులు తదితరులు ఉన్నారు.

ఎక్స్‌ప్రెస్ బస్సు ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

నూతన ఎక్స్‌ప్రెస్ బస్సును ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల

వికారాబాద్,జనవరి 05, ప్రభాతవార్త: వికారాబాద్-హైదరాబాద్ నూతన ఎక్స్ ప్రెస్ బస్సును మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి సహకా రంతో, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సారధ్యంలో వికారాబాద్ ని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. వికారాబాద్ ఆర్టీసీ డిపోలో 65 బస్సులు ఉండగా అందులో 64 బస్సులు ఆర్డినరీ బస్సులు ఉన్నాయని, కేవలం ఒకేఒక ఎక్స్‌ప్రెస్ బస్సు మాత్రమే ఉందని తెలిపారు. ఈ విషయాన్ని అసెంబ్లీ స్పీకర్ దృష్టికి తీసుకెళ్ల డంతో ఆయన స్పందించి వెంటనే నూతన ఎక్స్ ప్రెస్ బస్సు ని ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో మరిన్ని నూతన బస్సులను ప్రారంభించుకుందామని ఆమె అన్నా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు, ఫ్లోర్ లీడర్ అర్ర సుధాకర్ రెడ్డి, డిపో మేనేజర్ భక్షినాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్‌నాయక్, సత్యనారాయణ, రత్నారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్‌కుమాం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకోవాలి

-మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

కొడంగల్,జనవరి 5ప్రభాతవార్త సమాజంలో ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకుంటు పేద ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని కొడంగల్ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి అన్నారు.శుక్రవారం సాయంత్రం కొడంగల్ పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఇంటర్నేషనల్ లయన్స్‌క్లబ్ ప్రసిడెంట్ పట్టి హోళ్ళి నుంచి వచ్చిన సర్టిఫికేట్‌లను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సమాజంలో ప్రతి ఒక్కరు సేవా భావంతో మెలగాలని అన్నారు.లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో గతం నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.ఉచిత కంటి వైద్య శిబిరాలతో అంధత్వ నివారణ కోసం కృషి చేసినట్లు వివరించారు.అలాగే దంత వైద్ య శిబిరాలు,రక్తదాన శిబిరాలు,ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం,మొక్కలు నాటడం,చెవిటివారికి వినికిడి మిషన్‌ల పంపిణీ,వైద్యె ఆరోగ్య శిబిరాలు తదితర సేవా కార్యక్రమాలతో పేదలకు సేవ చేస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ మాట్లాడుతు త్వరలో కొడంగల్‌లో ప్రభుత్వం తరపున ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు వెంకట్‌రెడ్డి దేశ్‌ముఖ్,ఎన్గుల భాస్కర్,దాసప్పయాదవ్,శ్రీకిషన్‌రావు, జయతీర్థాచారీ, మురారి వశిష్ట,డాక్టర్ సాకేత్,మునీర్,టి.రాములు,కోట్రికె శ్రీనివాస్ గుప్త,అనంతచారీ, అశోక్‌కుమార్ కులకర్ణి,శ్రీనివాస్‌చారీ,దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయండి

అమీన్‌పూర్, జనవరి 5 ప్రభాతవార్త:

అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి అధికారులకు సూచించారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలో శుక్రవారం మున్సి పల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అధ్యక్షతన కమిషనర్ జ్యోతిరెడ్డి ఆధ్వర్యంలో సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. మున్సిపల్‌లోని వివిధ అభివృద్ధి పనులకు మున్సిపల్ సాధారణ నిధుల నుండి 2 కోట్లు 98 లక్షల రూపాయల మౌలిక సదుపాయాల నిర్వహణ పనులు చేపట్ట టానికి వైస్‌చైర్మన్ నందారం నరసింహగౌడ్, కౌన్సి లర్లు, కోఆప్షన్‌సభ్యులు ఆమోదం తెలిపారు. వార్డు ల్లో ఉన్న రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సరఫరా పైప్‌లైన్‌లో సమస్యలను పరిష్కరించాలని కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ చైర్మన్‌ను కోరారు. దీనికి మున్సిపల్ చైర్మన్ స్పందించి అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అమీన్‌పూర్ మున్సిపా లిటీ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యతలతో తనతోపాటు కౌన్సిల్ బాధ్యతగా తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను వెంటనే పరిష్క రించాలని కౌన్సిల్ సభ్యులను మున్సిపల్ చైర్మన్ కోరారు. ఈ సమావేశంలో మేనేజర్ మోహన్, మున్సిపల్ ఏఈ ప్రవీణ్, ఆర్‌వోఈ వెంకట రామయ్య, శానిటరీ ఇన్స్‌పెక్టర్ అంజన్‌కుమార్, హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారి శంకర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాండురంగారెడ్డి

ఎదులాబాద్‌లో దేవాలయం నుంచి శ్రీరామ అక్షింతలను తీసుకువస్తున్న నాయకులు

ఎదులాబాద్‌లో శ్రీరామ అక్షింతల ఊరేగింపు

ఘట్‌కేసర్, జనవరి 5, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో శుక్రవారం శ్రీరాముని అక్షింతలను ఊరేగించారు. ఈనెల 22న అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రారంభోత్స వం సందర్భంగా గ్రామానికి అక్షింతలు రాగా బిజెపి నాయకులు, అర్చకులు ప్రజల దర్శనానికి ఊరేగించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలు శ్రీరామ అక్షింతలను దర్శించుకునేలా చూస్తామని తెలిపారు. ఈనెల 22న ప్రజలు శ్రీరామ ప్రతిష్ట సందర్భంగా ప్రతి ఇంటిలో దీపావళి జరుపుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ పిలుపునిచ్చారు. శ్రీగోదాసమేత రంగమన్నార్‌నాయకస్వామి దేవస్థానం నుంచి శ్రీరామ అక్షింతలను ఊరేగింపుగా గ్రామంలోకి తీసుకువచ్చారు.

విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణకు పరీక్ష

కెపిఆర్ఐటీలో ఆన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తున్న అధ్యాపకులు

ఘట్‌కేసర్, జనవరి 5, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి కళాశాలలో టెక్స్ అకాడమీ ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఉచిత ఆన్‌లైన్ పరీక్షను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఉచిత కోర్సులు,ప్లేస్‌మెంట్ అందించే డ్రైవ్‌లు విద్యార్థుల ప్రకాశవంతమైన కెరీర్‌కు దోహదపడుతాయన్నారు. కోర్సులు పూర్తయిన విద్యార్థులకు ఉద్యోగాలు ఉద్యోగాలు కల్పిస్తామని, టెక్స్ అకాడమీ గ్రూపు కంపెనీల్లో ఉద్యోగాలు ప్రవేశాలు కల్పిస్తామని కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్‌దాస్ పేర్కొన్నారు. విద్యార్థులు కోర్సులు, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని ప్రిన్సిపాల్, యాజమాన్యానికి ఆయన తెలిపారు. కంప్యూటర్‌సైన్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.శ్రీకాంత్ మాట్లాడుతూ టెక్స్ అకాడమీ ప్రతినిధులకు దన్యవాదాలు తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులకు కోటా ప్రభాస్‌రెడ్డి, షేక్‌అహ్మద్, శీలం శిరీష, నీకాది సత్యనారాయణ, కుండోజు విజయ్, అఖిల్ థామస్ ఉచిత కోర్సులు, ఉద్యోగాలకు ఎంపికైనందుకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల టెక్నాలజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ ఆదేశిస్తే మల్కాజ్‌గిరి ఎంపిగా పోటీ చేస్తా..?

మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 5, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే మల్కాజ్‌గిరి ఎంపిగా తాను పోటీ చేస్తానని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. తనకు గతంలో మల్కాజ్‌గిరి ఎంపిగా పనిచేసిన అనుభవం ఉందని, ఈ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ స్థానాలు బిఆర్ఎస్ పార్టీ ఇటీవలనే గెలిచిందని ఆయన అన్నారు. పార్టీకి ప్రజల్లో ఆదరణ ఉందని, ఈ సారి రాష్ట్రంలో గతంలో కంటే ఎక్కువ ఎంపి సీట్లు బిఆర్ఎస్ నుంచి గెలుస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అయితే మల్కాజ్‌గిరి ఎంపిగా బిఆర్ఎస్ నుంచి మాజీ మంత్రి మల్లారెడ్డి లేదా ఆయన కుమారుడు భద్రారెడ్డి కూడ పోటీ చేయవచ్చని కూడ జోరుగా ప్రచారం జరుగుతుంది. అయితే ఎంపిగా మల్లారెడ్డి పోటీ చేస్తే మాత్రం, మేడ్చల్ ఎమ్మెల్యే పదవికి మళ్లీ ఆయన కోడలు ప్రీతిరెడ్డిని నిలబెట్టాలన్న యోచనలో కూడ ఉన్నట్లు కూడ జోరుగా ప్రచారం జరుగుతుంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య 39మాత్రమే ఉండటంతో ఎమ్మెల్యే స్థానాలు కీలకంగ ఉన్నందున ఎంపిగా మల్లారెడ్డి కుమారుడు భద్రారెడ్డిని పోటీలో దింపవచ్చని కూడ ప్రచారం జరుగుతుంది. త్వరలోనే ఇంతకీ మల్కాజ్‌గిరి నుంచి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి ఎవరు అనేది త్వరలోనే తెలుతుందన్న ప్రచారం కూడ జోరుగా సాగుతుంది.

ప్రజలకు సక్రమంగా నీటి సరఫరా చేయాలి: ఎంపిపి

మండల కార్యాలయంలో మిషన్‌భగీరథ నీటి సరఫరాపై సమీక్ష జరుపుతున్న ఎంపిపి సుదర శ్‌న్‌రెడ్డి

ఘట్‌కేసర్, జనవరి 5, ప్రభాతవార్త: గ్రామాల్లో ప్రజలకు మిషన్‌భగీరథ నీటిని సక్రమంగా అందించాలని ఎంపిపి ఏనుగు సుదర్శణ్‌రెడ్డి సూచించారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మిషన్ భగీరథ నీటి సమస్యపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అంతుకుమందు పలు గ్రామాల్లో ఆయన అధికారులతో కలిసి నీటిలో టిడిఎస్ పరీశీలించారు. 220 కనిస్టం నుంచి 350 గరిష్టస్థాయి ఉందని మిషన్ భగీరథ నీరు సరిగా రాగా ప్రజలు డబ్బులు ఇచ్చి త్రాగునీటిని కొనుగోలు చేస్తూ అనారోగ్యానికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. బోరు మోటార్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారని వేలాది రుపాయల బోర్ల కరెంట్ బిల్లు గ్రామపంచాయతీలు చెల్లిస్తున్నాయని ప్రజలకు నీరు ఉపయోగపడటం లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నెలకు 3 సార్లు ట్యాంకులను శుభ్రం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈసమావేశంలో సర్పంచ్ కాలేరు సురేశ్, మిషన్‌భగీరథ ఏఇ హరిణి, శామ్యూల్, మండల ఏఇ వెంకట్‌రెడ్డి, ఆరోగ్య కార్యకర్త పిట్టల శ్రీశైలం, సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మండల ఎస్ఏ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ సలహా మండలి సభ్యురాలు లిఖితకు సన్మానం

ఘట్‌కేసర్, జనవరి 5, ప్రభాతవార్త: బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా మహిళామోర్చ కార్యదర్శి చముడాల లిఖితయాదవ్ బిఎస్ఎన్ఎల్ సలహా మండలి సభ్యురాలిగా నియమితులైన సందర్భంగా ఆమెకు ఎంపిపి ఏనుగు సుదర్శణ్‌రెడ్డి సన్మానం చేశారు. శుక్రవారం ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపిపి చాంబర్‌లో లిఖితయాదవ్‌ను శాలువా కప్పి ఎంపిపి సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో జవహర్‌నగర్ కార్పొరేటషన్ బిజెపి అధ్యక్షులు కమల్, నాయకులు సంతోష్‌గుప్తా, మహేందర్‌యాదవ్, వేపుల సన్నీ, లక్ష్మీరెడ్డి, ముచ్చర్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ ఆడ్వైసరీ మెంబర్ లిఖితయాదవ్‌ను సన్మానిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

అక్రమంగా తరలిస్తున్న డీజిల్ ట్యాంకర్ సీజ్

బంట్వారం,జనవరి 05 (ప్రభాతవార్త) : అక్రమంగా కర్ణాటక రాష్ట్రం నుండి తెలంగాణలోకి తెస్తున్న డీజిల్ ట్యాంకర్‌ను బంట్వా రం పోలీ సులు శుక్రవారం గుర్తించి సీజ్ చేశారు. ఇందుకు సంబం ధించిన వివరాలు సీఐ రామకృష్ణ తెలిపిన మేరకు ఇలా ఉన్నాయి. గురువారం రాత్రి కర్ణాటకలోని కుంచవరం గ్రామం నుండి (టీఎస్ 35 టి 39 69) నెంబర్ గల ట్యాంకరలో 3000 లీటర్ల డీజిల్ అక్రమంగా శంకర్పల్లికి తరలిస్తున్నారు. ఈ వాహనాన్ని బంట్వారం సమీపంలో పోలీసులు గుర్తించి, పట్టుకొని విచారించగా అక్రమంగా డీజిల్ తరలి స్తున్నట్లు తెలిసింది. కాగా ఉదయం వాహనాన్ని సీజ్ చేసి విచారణ నిమిత్తం సివిల్ సప్లై అధికారులకు తెలియజేసినట్లు సిఐ చెప్పారు. సివిల్ సప్లై అధికారుల విచారణ అనంతరం కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

గంజాయి పట్టివేత

పోలీసులు పట్టుకున్న గంజాయి

వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్, స్థానిక పోలీసులు శుక్రవారం ఉదయం కర్ణాటక నుండి ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు గంజాయితో తొరుమామిడి గ్రామం వైపు వస్తున్నారు. సమాచారంతో బండమీదిపల్లి గేట్ సమీపంలో వాళ్లని అడ్డుకొని తనిఖీ చేయగా వారి వద్ద 500 గ్రాముల ఎండు గంజాయిలభించిందన్నారు. గంజాయిని మరియు ఇద్దరు వ్యక్తులు, ద్విచక్ర వాహనం అదుపు లోకి తీసుకోవడం జరిగిందని సీఐ చెప్పారు.

బోధన సామర్థ్యాల మెరుగకు కాంప్లెక్స్ సమావేశాలు

పుల్కల్, జనవరి 5, ప్రభాతవార్త: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో మండల స్థాయి ప్రాథ మిక పాఠశాలల కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. సమావేశినికి ముఖ్య అతిథిగా ఎంఈఓ డి.అంజయ్య బోధన మెరుగ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. లెసన్స్ ప్లాన్, బెస్ట్ ప్రాక్టీస్ పాఠశాల బోధన సమస్యలపై సమావేశంలో చర్చించినట్లు ఎంఈఓ అంజయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి సంగప్ప, ఆర్‌పిఈ మల్లేశం, ప్రసాద్, పిఆర్‌పిలు ప్రభాకర్, మల్లేశం పాల్గొన్నారు.

క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పూజలు

సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 5, ప్రభాతవార్త: పట్టణంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభా కర్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వైకుంఠపురం ప్రధాన అర్చకులు వరదాచారులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు ఆశీర్వచనాలు చేసి శాలువాతో సన్మానించి ఆలయ జ్ఞాపికను ఎమ్మెల్యేకు అందచేశారు.బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు శుభాకాంక్